# CM Revanth asks V-Cs to drop all insignificant courses

- Says universities should not become 'rehabilitation centres' for professors
- Directs to submit a report on requirement of funds, buildings and appointments

HANS NEWS SERVICE
HYDERABAD



EMPHASISING that all universities in the state should adopt a student-centric approach , Chief Minister A Revanth Reddy asked Vice-Chancellors to cancel all insignificant courses in the universities and introduce advanced courses to meet the growing market demand and provide good employment opportunities to the students.

In a meeting with the Vice-Chancellors of all universities here on Friday, the Chief Minister said that students from the affluent families are joining the private universities by choosing courses which are on high demand in the market. Revanth Reddy said the poor students should also get such quality education in the government universities and compete with well trained students in private institutions. The CM asked the V-Cs to assign the administrative responsibilities to the Professors who are teaching unimportant courses. The universities should not be converted into rehabilitation centres for some professors, the CM noted.

When the Vice-Chancellors brought to the attention of the CM their problems mainly the shortage of professors, buildings and other facilities in the institutions, Revanth Reddy said that the government is ready to allocate necessary funds for the improvement of education standards in the universities. He asked the Vice-Chancellors of all universities to hold a meet and discuss the common problems facing the universities with State Government Advisor K Keshava Rao and submit a report on the steps to be taken to the government.

# Bring market-driven courses to varsities, Revanth tells VCs



# సుల్తాన్‌పూర్ కళాశాలకు 15 ఎకరాల కేటాయింపు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ సుల్తాన్‌పూర్ కళాశాల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం 15 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. ఈ మేరకు శుక్రవారం ఆందోల్-జోగిపేట ఆర్డీవో పాండు నుంచి వీసీ ప్రొఫెసర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి సంబంధిత పత్రాన్ని స్వీకరించారు. సర్వే నంబరు 1141/పీలోని 15 ఎకరాల ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని కేటాయిస్తూ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఉత్తర్వులు జారీ చేయగా ఆర్డీవో వాటిని వీసీకి అందజేశారు. కార్యక్రమంలో చీఫ్ ఇంజినీర్ ఎం.శ్రీనివాసులు, ఈఈ చంద్రశేఖర్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.సునీతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆర్డీవో పాండు నుంచి స్థల కేటాయింపు పత్రాన్ని స్వీకరిస్తున్న వీసీ ప్రొ.టి. కిషన్‌కుమార్‌రెడ్డి

# ఈఏపీ సెట్‌కు తగ్గిన దరఖాస్తులు

- ముగిసిన ఆన్‌లైన్ దరఖాస్తు గడువు
- 2.91 లక్షల మంది నుంచి వచ్చిన దరఖాస్తులు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్ష (టీజీఈఏపీ సెట్)కు ఆన్‌లైన్ దరఖాస్తు గడువు శుక్రవారంతో ముగిసింది. అపరాధ రుసుముతో ఈ నెల 24 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఇప్పటివరకూ 2,91,965 దరఖాస్తులు వచ్చినట్టు సెట్ కో-కన్వీనర్, జేఎన్‌టీయూహెచ్ రెక్టార్ ప్రొఫెసర్ విజయకుమార్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు. ఇంజనీరింగ్‌లో 2,10,567, అగ్రి, ఫార్మా విభాగానికి 81,172, అలాగే ఇంజనీరింగ్, అగ్రి.. ఈ రెండు విభాగాలకు 226 దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. ఈసారి స్థానిక కోటాను ఎత్తివేయడంతో సెట్‌కు దరఖాస్తులు తగ్గాయి. గత ఏడాదితో పోలిస్తే 62,838 దరఖాస్తులు తక్కువగా వచ్చాయి. ఇంజనీరింగ్ విభాగంలో గత ఏడాది 2,54,543 దరఖాస్తులు వస్తే, ఈసారి మాత్రం 2,10,567 వచ్చాయి. ఏపీ స్థానికత గల విద్యార్థులు 15 శాతం స్థానికేతర కోటా కింద దరఖాస్తు చేసే వెసులుబాటును ఈ సంవత్సరం నుంచి ఎత్తివేశారు.

# వర్సిటీలు పునరావాస కేంద్రాలుగా మారొద్దు

- ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ వర్సిటీలను తీర్చిదిద్దాలి
- కేకేకు సమస్యలు తీర్చే బాధ్యతలు: సీఎం

హైదరాబాద్, ఏప్రిల్ 4 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని యూనివర్సిటీలను కొందరు ప్రొఫెసర్లకు పునరావాస కేంద్రాలుగా మార్చొద్దని సీఎం రేవంత్‌రెడ్డి వైస్‌చాన్స్‌లర్లకు సూచించారు. డబ్బున్న వారంతా ప్రైవేట్ విశ్వవిద్యాలయాల వైపు వెళ్లిపోతున్నారని, అందువల్ల ప్రభుత్వ వర్సిటీలు ప్రైవేట్‌తో పోటీపడాలని అన్నారు. విద్యార్థి కేంద్రంగా వర్సిటీలు పనిచేయాలని చెప్పారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో శుక్రవారం సీఎం యూనివర్సిటీలపై సమీక్షించారు. పెద్దగా ప్రాధాన్యంలేని కోర్సులను రద్దుచేసి, కొత్త కోర్సులను ప్రవేశపెట్టాలని చెప్పారు. యూనివర్సిటీ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే కేశవరావుతో సమావేశం కావాలని సూచించారు. అనంతరం వర్సిటీల వారీగా చర్యలపై నివేదిక రూపొందించి సమర్పించాలని అన్నారు.

## 'మెరుగైన విద్యకు ప్రణాళికలు సిద్ధం చేయండి'

రాష్ట్రంలో మెరుగైన విద్యా వ్యవస్థ రూపకల్పనకు సమగ్ర విధాన పత్రం రూపొందించాలని సీఎం రేవంత్‌రెడ్డి విద్యాకమిషన్‌ను ఆదేశించారు. ఉత్తమ విద్యావ్యవస్థ కోసం ఎంత ఖర్చయినా వెనుకాడబోమని చెప్పారు. అంగన్‌వాడీలు, పాఠశాలల్లో తీసుకురావాల్సిన మార్పులపై అన్ని వర్గాలతో చర్చించి విధానపత్రాన్ని తయారుచేయాలని సూచించారు. ఫౌండేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ప్రధానకార్యదర్శి డాక్టర్ జయప్రకాశ్ నారాయణ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కే కేశవరావు, శ్రీనివాసరాజు, సీఎంవో కార్యదర్శి మాణిక్‌రాజ్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాస్, విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా, విద్యాకమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఈవీ నర్సింహారెడ్డిలు పాల్గొన్నారు.

---

వర్సిటీలు విద్యార్థులకు..

# భవిష్యత్తు కల్పించాలి

**మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కోర్సులను బోధించాలి.. పెద్దగా ప్రాధాన్యం లేని వాటిని రద్దు చేయాలి**



---



# ప్రొఫెసర్లకు పునరావాస కేంద్రాలుగా మార్చొద్దు

**వైస్ చాన్స్‌లర్లతో సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి**

---

# టీజీ ఎప్‌సెట్ దరఖాస్తుకు ముగిసిన గడువు

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఎప్‌సెట్-2025కు దరఖాస్తు గడువు శుక్రవారంతో ముగిసింది. అయితే ఆలస్య రుసుం రూ.200తో ఈ నెల 8 వరకు, 500తో 14 వరకు, రూ.5 వేలతో 24 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. శుక్రవారం సాయంత్రానికి మొత్తం 2,91,965 దరఖాస్తులు అందగా, ఇందులో ఇంజనీరింగ్ స్ట్రీమ్ కోసం 2,10,567 మంది, అగ్రికల్చర్ స్ట్రీమ్ కోసం 81,172 మంది, రెండు స్ట్రీమ్‌ల కోసం 226 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. టీజీ ఎప్‌సెట్ అగ్రికల్చర్ పరీక్షలు ఏప్రిల్ 29, 30 తేదీల్లో, ఇంజనీరింగ్ పరీక్షలు మే 2 నుంచి 4వ తేదీ వరకు జరగనున్నాయి. టీజీ ఎప్‌సెట్‌కు గతేడాదికన్నా ఈ ఏడాది దరఖాస్తుల సంఖ్య గణనీయంగా తగ్గింది. 2024లో టీజీ ఎప్‌సెట్‌కు మొత్తం 3,54,786 మంది దరఖాస్తు చేసుకోగా, 2025 ఎప్‌సెట్‌కు గడువులోగా అందిన దరఖాస్తులు 2.92 లక్షలలోపే ఉండడం గమనార్హం. ఈ ఏడాది టీజీ ఎప్‌సెట్ పరీక్షలు రాసేందుకు ఏపీ అభ్యర్థులకు అవకాశం కల్పించకపోవడం వల్లే దరఖాస్తుల సంఖ్య తగ్గినట్లు తెలుస్తోంది.

# ఆందోల్‌లో జేఎన్‌టీయూ ఫార్మసీ పీజీ క్యాంపస్

- 15ఎకరాల భూమిని కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): సుల్తాన్‌పూర్‌లోని అందోల్ గ్రామంలో ఫార్మసీ పీజీ క్యాంపస్ ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 15 ఎకరాల భూమిని కేటాయించింది. ఫార్మసీ కళాశాలను మరింత విస్తరించాలన్న జేఎన్‌టీయూ ఉన్నతాధికారుల ప్రతిపాదన మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా భూమికి సంబంధించిన డాక్యుమెంట్లను శుక్రవారం జేఎన్‌టీయూ వీసీ కిషన్‌కుమార్ రెడ్డికి.. ఆందోల్ ఆర్డీవో పండు అందజేశారు. ఈ సందర్భంగా క్యాంపస్ కోసం ప్రభుత్వం నుంచి భూమి కేటాయించేందుకు సహకరించిన మంత్రి దామోదర రాజనర్సింహాకు వర్సిటీ ఉన్నతాధికారులు కృతజ్ఞతలు తెలిపారు. కాగా, ఆందోల్‌లో ఫార్మసీ పీజీ క్యాంపస్ నిర్మాణానికి రూ.40 కోట్ల వ్యయమవుతుందని, ఆ నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి జేఎన్‌టీయూ నుంచి ప్రతిపాదనలు పంపినట్లు తెలిసింది.

# ..పునరావాస కేంద్రాలుగా మార్చొద్దు

# ఎప్‌సెట్‌కు 2.91లక్షల దరఖాస్తులు

- ముగిసిన దరఖాస్తుల సమర్పణ గడువు

హైదరాబాద్, ఏప్రిల్ 4 (నమస్తే తెలంగాణ): ఎప్‌సెట్ దరఖాస్తుల స్వీకరణ గడువు శుక్రవారంతో ముగిసింది. 2.91లక్షలకు పైగా దరఖాస్తులొచ్చాయి. రూ.250 ఆలస్య రుసుముతో ఈ నెల 9 వరకు, 500తో ఈ నెల 14 వరకు, 2,500 ఆలస్య రుసుముతో ఈ నెల 18 వరకు, 5 వేల ఆలస్య రుసుముతో ఈ నెల 24 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశమున్నది. ఈ నెల 19 నుంచి హాల్‌టికెట్లు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉండొచ్చు.

## డిగ్రీలో సెమిస్టర్ పరీక్షలు

# 50 మార్కులకే

- ప్రాజెక్టుకు 25, మిడ్‌టర్మ్‌కు మరో 25 కేటాయింపు
- దోస్త్‌లో బకెట్ విధానం తొలగింపు
- వీసీల భేటీలో పలు కీలక నిర్ణయాలు

..మిగతా 2లో



# మెరుగైన విద్యా వ్యవస్థకు పాలసీ

- ఆ దిశగా అధ్యయనాత్మక విధాన పత్రం రూపొందించండి
- అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాల స్థాయిలో మార్పులు అవసరం
- విద్యా కమిషన్ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి

[illegible]

# డిగ్రీలో సెమిస్టర్ పరీక్షలు 50 మార్కులకే



వీసీల సమావేశంలో మాట్లాడుతున్న ఆచార్య బాలకిష్టారెడ్డి

[illegible]

**సమావేశంలో తీసుకున్న మరికొన్ని నిర్ణయాలు ఇలా..**

[illegible]

**జూన్ 16 నుంచి తొలి సెమిస్టర్ తరగతులు**

[illegible]

# ముగిసిన డిజైన్ హ్యాకథాన్ కార్యశాల

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో రెండురోజుల డిజైన్ హ్యాకథాన్ కార్యశాల శుక్రవారం ముగిసింది. వర్సిటీ సెమినార్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో డిజైన్ హారిజాన్స్ సంస్థ వారు వివిధ రకాల ప్రాబ్లమ్స్ ఇవ్వగా విద్యార్థి బృందాలు పరిష్కార మార్గాలను సూచించారు. ఉత్తమ పరిష్కారాలను సూచించిన మూడు బృందాలకు సంస్థ నగదు బహుమతులు అందించింది.

# ఎప్‌సెట్ ఇంజినీరింగ్‌కు 2.10 లక్షల దరఖాస్తులు

- ఆలస్య రుసుం లేకుండా ముగిసిన గడువు
- నేటి నుంచి 9వ తేదీ వరకు రూ.250తో అవకాశం

ఈనాడు, హైదరాబాద్: ఎప్‌సెట్ ఇంజినీరింగ్‌తో పాటు అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగాలకు ఆలస్య రుసుం లేకుండా దరఖాస్తు చేసే గడువు శుక్రవారంతో ముగిసింది. ఇంజినీరింగ్‌కు 2,10,567, అగ్రికల్చర్- ఫార్మసీకి 81,172, రెండింటికీ 226 కలిపి మొత్తం 2,91,965 దరఖాస్తులు అందాయని ఎప్‌సెట్ కన్వీనర్ ఆచార్య బి.డీన్ కుమార్, కోకన్వీనర్ ఆచార్య కె.విజయకుమార్‌రెడ్డి తెలిపారు. రూ.250 ఆలస్య రుసుంతో ఈ నెల 9 వరకు.. తరువాత రూ.5 వేలతో 24వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. గత ఏడాది ఇంజినీరింగ్‌కు 2,54,750 మంది దరఖాస్తు చేయగా 2,40,617 మంది పరీక్ష రాశారు. ఈసారి ఏపీ విద్యార్థులకు అవకాశం లేనందున దరఖాస్తులు తగ్గుతాయని భావిస్తున్నారు. ఇక అగ్రికల్చర్- ఫార్మసీకి గత ఏడాది 1,00,432 దరఖాస్తులు వచ్చాయి. రెండు విభాగాలకు కలిపి ఆలస్య రుసుంతో వచ్చే దరఖాస్తులు మరో 10 వేలకు మించవని భావిస్తున్నారు.

# డిమాండ్ ఉన్న కోర్సులను ప్రవేశపెట్టండి

- విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడని వాటిని రద్దు చేయండి
- ఆచార్యులకు పునరావాస కేంద్రాలుగా యూనివర్సిటీలను మార్చొద్దు
- వీసీల సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి

[illegible]

### రాత పరీక్ష లేకుండా ఆచార్యుల నియామకాలు

[illegible]

## మెరుగైన విద్యా వ్యవస్థకు పాలసీ

[illegible]



• అధ్యాపకుల ఖాళీల భర్తీకి గ్రీన్‌సిగ్నల్ • రెండున్నరవేల పోస్టులను పారదర్శకంగా భర్తీ చేయాలని సీఎం రేవంత్ ఆదేశం • మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కోర్సులకు ప్రాధాన్యం ఇవ్వాలి • వైస్ ఛాన్సలర్ల సమావేశంలో ముఖ్యమంత్రి

# కొలువుల కోర్సులు కొత్త బోధన

హైదరాబాద్,ఆంధ్రప్రభ బ్యూరో : తెలంగాణలోని విశ్వ విద్యాలయాలన్నీ విద్యార్థులే కేంద్రం (సెంట్రిక్)గా పని చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దే కోర్సులు ప్రవేశ పెట్టాలని మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కోర్సులను బోధించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. విశ్వ విద్యాలయాల ఉపకులపతులతో (వైస్ ఛాన్సలర్లు) సీఎం రేవంత్ రెడ్డి ఐసీసీసీలో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం

➲ 32 పేజీలో...



# కొలువుల కోర్సులు కొత్త బోధన



# విద్యపై రాజీలేదు

• మెరుగైన వ్యవస్థను సిద్ధం చేయండి • జీవిత ప్రమాణాలు పెంపొందించేలా ఉండాలి • భాష, విషయ పరిజ్ఞానం రెండూ ప్రధానమే.. • విద్యా కమిషన్ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## వీరనారి చాకలి ఐలమ్మ వర్సిటీ లోగో ఆవిష్కరణ

• సీఎం రేవంత్ చేతుల మీదుగా విడుదల



## వర్సిటీలకు ఎన్ని నిధులైనా ఇస్తం..

యూనివర్సిటీలన్నీ విద్యార్థుల కేంద్రంగా పని చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దే కోర్సులు ఉండాలని, మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కోర్సుల బోధనకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో యూనివర్సిటీల వైస్ చాన్స్‌లర్లతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రాధాన్యం లేని పాత కోర్సులను రద్దు చేసి, నూతన కోర్సులను ప్రవేశపెట్టాలని ఆయన సూచించారు. ఆయా కోర్సులకు సంబంధించి ప్రొఫెసర్లకు అడ్మినిస్ట్రేటివ్ బాధ్యతలు అప్పగించాలని ఆదేశించారు. కొందరు ప్రొఫెసర్లకు రిహాబిలిటేషన్ సెంటర్లుగా యూనివర్సిటీలను మార్చొద్దని స్పష్టం చేశారు. "ప్రస్తుతం ప్రభుత్వ యూనివర్సిటీలకు ఆర్థిక స్తోమత లేని గ్రామీణ ప్రాంత విద్యార్థులే ఎక్కువగా వస్తున్నారు. వారికి సరైన భవిష్యత్ కల్పించేలా బోధన ఉండాలి. ఆర్థిక స్తోమత ఉన్న కుటుంబాల నుంచి వచ్చిన వారు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కోర్సులను ఎంచుకొని ప్రైవేటు యూనివర్సిటీల వైపు వెళ్లిపోతున్నారు. వారితో ఎదురయ్యే పోటీని ప్రభుత్వ వర్సిటీల విద్యార్థులు ఎదుర్కోవాలంటే డిమాండ్ ఉన్న కోర్సులనే మనం బోధించాల్సి ఉంటుంది" అని అన్నారు. వర్సిటీల్లోని సమస్యలను వీసీలు వివరించగా.. యూనివర్సిటీలకు అవసరమైన నిధులు కేటాయిస్తామని సీఎం హామీ ఇచ్చారు. వీసీలంతా తమ ఉమ్మడి సమస్యలు, అలాగే వర్సిటీల వారీగా సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావుతో సమావేశం కావాలని సూచించారు. అనంతరం యూనివర్సిటీల వారీగా తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు. సమావేశంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి, యూనివర్సిటీల వైస్ చాన్స్‌లర్లు ప్రొఫెసర్లు కుమార్ మొలుగారం, కె.పత్రాప్ రెడ్డి, డాక్టర్ టి.యాదగిరిరావు, ఖాజా అల్తాఫ్ హుస్సేన్, జి.ఎన్. శ్రీనివాస్, ఉమేశ్ కుమార్, సూర్య ధనంజయ్, కిషన్ కుమార్ రెడ్డి, టి.గంగాధర్, ఎ.గోవర్ధన్, వి.నిత్యానందరావు, ఘంటా చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# Universities courses should be in line with requirements, says CM

The Hindu Bureau
HYDERABAD



Chief Minister A. Revanth Reddy with the Vice Chancellors and officials at the VCs meeting in Hyderabad on Friday.

Stressing the need for the universities in the State to be student-centric, Chief Minister A. Revanth Reddy has instructed the universities to introduce courses that will secure the future of students.

Universities should introduce courses that have demand in the market so that students from different backgrounds get employment opportunities. The Chief Minister made these comments on Friday during a conference with the Vice-Chancellors of universities in the State.

He said a majority of students from rural areas who could not afford education in the private sector were coming to the State-run universities, and it was the responsibility of the managements of the government universities to ensure that these students were prepared for their future needs. This was necessary at a time when students with good financial backing were joining private institutions to ensure that students from underprivileged communities could withstand the competition.

Mr. Revanth Reddy emphasised the need for scrapping courses which lost relevance and replace them with new courses to prepare students to be ready to cater to the requirements of the emerging technologies and changing dynamics. He recommended that professors who were into teaching the old methodologies were given administrative responsibilities so that universities did not become rehabilitation centres for certain categories of professors. The Vice Chancellors brought to the CM's notice problems such as shortage of professors, infrastructure like buildings and amenities. Mr. Revanth Reddy assured his government's commitment to provide funds for improvement of infrastructure in the universities and asked them to give a comprehensive report on their requirements.

# Govt mulls policy framework to transform education system

*Continued from p1*

He highlighted how the current system has stifled student creativity and critical thinking.

Dr Narayana proposed several key reforms, including revamping the examination system, strengthening school inspections, and introducing measures to enhance students' life skills.

# Govt mulls policy framework to transform education system

## CM discusses challenges in system; calls for major reforms

HANS NEWS SERVICE
HYDERABAD

THE Telangana government will soon unveil a comprehensive Policy Document aimed at establishing the best possible education system in the state, said Chief Minister A Revanth Reddy on Friday. The government is prepared to allocate substantial funding to build a high-quality education infrastructure in the state, he added.



Chief Minister Revanth Reddy at a review meeting of the Education Commission and Education Department at the Command Control Center in Hyderabad on Friday

During a review meeting with the Education Commission to assess the shortcomings of the current education system and propose necessary reforms, the Chief Minister emphasised that the new policy must be grounded in field-level realities and adopt a practical, results-oriented approach. Highlighting his administration's commitment to the education sector, the Chief Minister outlined key initiatives including the appointment of teachers, formation of Amma Adarsha Committees, distribution of textbooks and uniforms, and the construction of Young India Integrated Residential Schools and the Young India Skills University.

Revanth Reddy stressed the importance of quality primary education as a foundation for students' academic success in higher education. A robust policy framework, he said, must be developed through consultations with education associations and prominent members of society, particularly focusing on reforms needed in Anganwadi centers and primary schools. "We must make the best use of our available resources. Expert suggestions and public feedback will play a critical role in positioning Telangana as a national leader in education," Revanth Reddy stated. Education Commission Chairman Akunuri Murali presented an overview of education models adopted by various states and countries through a detailed PowerPoint presentation. Dr Jayaprakash Narayana, general secretary of the Foundation for Democratic Reforms, provided a historical analysis of education reforms from 1960 to the present. Continued on Page 7